# యతీన్ద్రమతదీపిక

తత్వం : చిదచిత్పదార్థముల రెండిటితో అపృథక్సిద్ధముగా నిత్యయుక్తుడైయియున్న శ్రీమన్నారాయణుడే తత్వం

మొక్షోపాయము : భక్తి ప్రపత్తులచే ప్రసన్నుడైన శ్రీమన్నారాయణుడే మొక్షోపాయము

ప్రాప్యము : పరమపదముననుండు శ్రీమన్నారాయణుడే ప్రాప్యము



# ప్రమాణము

ప్రమాణము : ప్రమాత్మక జ్ఞానమునకు కరణము అగునది ప్రమాణము

యదార్థజ్ఞానమును కలిగించునది ప్రమాణము

ప్రమ : యధావస్థిత వ్యవహారానుగుణజ్ఞానము

### జ్ఞానము

- ప్రమ
  - ఇది రజతము - యధావస్థిత వ్యవహారానుగుణజ్ఞానము
- భ్రమ
  - ముత్యపుచిప్పనుచూచి ఇది రజతము అనుకోవడం

### ప్రమాణము – దోషములు

- అవ్యాప్తి -
  - ✓ లక్ష్యములో ఒకచోట లక్షణము వర్తింపక పోవుట – (జీవుడు గుణత్రయ వశుడు – నిత్యులు , ముక్తులు గుణత్రయవశ్యులు కారు)
- అతివ్యాప్తి
  - ✓ లక్ష్యములందంతటను వర్తించుచు లక్ష్యము కాని వాని యందు వర్తించుట ( జీవుడు జ్ఞానగుణము కలవాడు – జీవునికి పరమాత్మయందున జ్ఞానగుణము కలదు)
- అసంభవం
  - ✓ లక్ష్యములలో దేనియందు లక్షణము వర్తింపకపోవుట ( కంటికి కనపడవాడు జీవుడు – ఏ జీవుడు కంటికి కనపడడు)

### లక్షణము – దోషములు

- సంశయం
  - ధర్మిని గ్రహించినపుడు పరస్పర విరుద్ధముగల అనేక విషయములు భాసించుట . ఒక పొడుగుగానున్న వస్తువునుచూచి ఇది స్థాణువా , పురుషుడా అని పరస్పర విరుద్ధములగు విశేషణములు భాసించుట ( అనగా , ఆ ధర్మి స్థాణుఅయినచో పురుషుడు కారాదు)
- అన్యధాజ్ఞానము
  - ధర్మ విపర్యాసము, ఉన్న ధర్మమును లేదనుకొనుట, లేని ధర్మమును ఉన్నది ఆనుకొనుట. (e.g.ఆత్మయందు కర్తుత్వము లేదు అనుట)
- విపరీత జ్ఞానము
  - ధర్మి విపర్యాసము, ఒక వస్తువును ఇంకొక వస్తువు ఆనుకొనుట. (ముత్యపుచిప్పనుచూచి ఇది రజతము అనుకోవడం)